SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 169 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | సోమవారం 07-09-2026



## ధర్నాలు మాని అసెంబ్లీకి రండి

- సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు
- బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయిందన్న శ్రీధర్ బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

**హైదరాబాద్ :**

తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా దిశానిర్దేశం కోల్పోయి పక్కదారి పడుతోందని - మిగతా 2 లో

## డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత




- కవితపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్
- కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారని కవిత మండిపాటు
- కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరిక

**హైదరాబాద్ :**

తనపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను కేవలం సస్పెండ్ చేసి సరిపెట్టారంటూ తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను దూషిస్తే మూడేళ్ల జైలు శిక్ష పడే చట్టాలు ఉన్నప్పటికీ పోలీసు యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు - మిగతా 2 లో

# పురపోరుకు సర్కార్ ముందడుగు

- మేయర్ ఎన్నిక నిబంధనలు ఖరారు
- మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ముందడుగు
- మేయర్, చైర్‌పర్సన్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకునే నిబంధనలు ఖరారు
- కొత్త పాలకవర్గం వచ్చిన 15 రోజుల్లోపు డిప్యూటీ మేయర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికలు




**హైదరాబాద్ :**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ముందడుగు పడింది. ఇటీవల సవరించిన మున్సిపల్ చట్టాలకు అనుగుణంగా నగరపాలక సంస్థల్లో మేయర్, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్‌ను ప్రత్యక్ష పద్ధతిలో, డిప్యూటీ మేయర్, వైస్ చైర్‌పర్సన్‌ను పరోక్ష పద్ధతిలో ఎన్నుకునే విధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ఎన్నికకు అనుసరించాల్సిన నిబంధనలు ప్రకటించింది. ఓటర్ల జాబితాల ప్రచురణ, వార్డుల విభజన పూర్తయి 59 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు కోసం షెడ్యూల్ విడుదల - మిగతా 2 లో

# పురపోరుకు సర్కార్ ముందడుగు

- మేయర్ ఎన్నిక నిబంధనలు ఖరారు
- మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ముందడుగు
- మేయర్, చైర్‌పర్సన్‌ను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకునే నిబంధనలు ఖరారు
- కొత్త పాలకవర్గం వచ్చిన 15 రోజుల్లోపు డిప్యూటీ మేయర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నికలు



**అమరావతి :**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ముందడుగు పడింది. ఇటీవల సవరించిన మున్సిపల్ చట్టాలకు అనుగుణంగా నగరపాలక సంస్థల్లో మేయర్, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్‌ను ప్రత్యక్ష పద్ధతిలో, డిప్యూటీ మేయర్, వైస్ చైర్‌పర్సన్‌ను పరోక్ష పద్ధతిలో ఎన్నుకునే విధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ఎన్నికకు అనుసరించాల్సిన నిబంధనలు ప్రకటించింది. ఓటర్ల జాబితాల ప్రచురణ, వార్డుల విభజన పూర్తయి 59 నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు కోసం షెడ్యూల్ విడుదల చేసింది.నగరపాలక సంస్థల్లో డిప్యూటీ మేయర్, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో వైస్ ఛైర్మన్ ఎన్నికలకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. నగరపాలక సంస్థల్లో ఎన్నికైన కార్పొరేటర్లు వారిలో ఒకర్ని చేతులెత్తే విధానంలో డిప్యూటీ - మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్‌లో 28 జడ్పీలు




- పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వ ఉత్తర్వులు
- రాష్ట్రంలో 13 నుంచి 28కి పెరిగిన జిల్లా పరిషత్‌లు
- కొత్త జడ్పీల పరిధిలోకి 660 మండల పరిషత్‌లు
- అదనంగా 15 సీఈఓ, 15 డిప్యూటీ సీఈఓ పోస్టుల ఏర్పాటు
- సెప్టెంబర్ 24 తర్వాత అమల్లోకి రానున్న పునర్వ్యవస్థీకరణ

**అమరావతి :**

రాష్ట్రంలో జిల్లా ప్రజాపరిషత్‌ల (జడ్పీపీ) పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం ఉన్న 13 జడ్పీల స్థానంలో కొత్తగా 28 జిల్లా పరిషత్‌లను ఏర్పాటు - మిగతా 2 లో



## ఏపీ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్

- పీవీ మోహన్‌కు బాధ్యతలు
- ప్రస్తుత ఇన్‌ఛార్జ్ మాణికం ఠాగూర్‌పై వేటు
- ఏపీకి చెందిన సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర ఇన్‌ఛార్జ్ బాధ్యతలు
- పంజాబ్‌కు సచిన్ పైలట్, అస్సాంకు భూపేష్ భగేల్ ఇన్‌ఛార్జ్‌లు
- నియామకాలను ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

**అమరావతి :**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పార్టీలో పలు కీలక మార్పులు చేపట్టింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా కర్ణాటకకు చెందిన ఎమ్మెల్సీ పీవీ మోహన్‌ను నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతల్లో ఉన్న తమిళనాడు ఎంపీ మాణికం ఠాగూర్‌ను - మిగతా 2 లో

## 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం



- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- 2014 కంటే ముందు మాదకద్రవ్యాలపై పోరాటం చాలా చిన్నగా జరిగేదని గుర్తుచేశారు

**ఢిల్లీ :**

డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారమవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కేంద్రం స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసిందని వెల్లడించారు. గోవా పర్యటనలో - మిగతా 2 లో



## పుతిన్‌తో ట్రంప్ దూతల భేటీ

- రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందంపై చర్చ
- రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అమెరికా ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ భేటీ
- ఉక్రెయిన్, రష్యా యుద్ధంపై చర్చ

**ఢిల్లీ :**

ఉక్రెయిన్‌తో నాలుగన్నర ఏళ్లుగా సాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ప్రయత్నాలను అమెరికా ముమ్మరం చేసే దిశగా అడుగులు పడుతున్నట్లు కనిపిస్తోంది. ఇందులో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్‌కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ శనివారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు. ఉక్రెయిన్- రష్యా యుద్ధానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే లక్ష్యంతో అమెరికా అడుగులు వేస్తున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అమెరికా ప్రతినిధి బృందానికి సాదర స్వాగతం పలికారు. భేటీ ప్రారంభం కావాడానికి ముందు పుతిన్ మాట్లాడారు. ప్రస్తుతం - మిగతా 2 లో

## 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా వాళ్లంతా బయటకొచ్చారు



- ప్రధాని మోదీ
- 'దిమాగీ నక్సల్' అనే హోమియోపతి మాత్రతో విమర్శకుల అసలు రంగు బయటపడిందన్న మోదీ
- గత ప్రభుత్వాల హయాంలోని వైఫల్యాలను విద్యార్థులకు వివరించిన ప్రధాని
- 2008 ఆర్థిక సంక్షోభం ఎదుర్కోవడంలో నాటి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- కరోనా, యుద్ధం వంటి సంక్షోభాలను తన ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొందని వెల్లడి
- భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ఆశలు నెరవేరడం లేదని వ్యాఖ్య

# సంపాదకీయం

## పాలిటెక్నిక్.. 'శక్తి'యుక్తం!

ప్రస్తుత విద్యా విధానంలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ స్థాయిల్లో మెజారిటీ విద్యార్థులు డిగ్రీలు సాధిస్తున్నప్పటికీ, పరిశ్రమలకు అవసరమైన కనీస నైపుణ్యాలు లేకపోవడమే నేటి నిరుద్యోగానికి ప్రధాన సమస్యగా మారింది. ఐటీ రంగంలో ప్రస్తుతం ప్రపంచాన్ని ఊపేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విప్లవాన్ని తట్టుకుని సంస్థలు మునుపటిలా పెద్ద మొత్తంలో ఉద్యోగాలు సృష్టించే రోజులు పోయాయి. అదే సమయంలో రానున్న రోజుల్లో మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్ వంటి సంప్రదాయ ఇంజనీరింగ్ విద్య కీలకం కానుందని నిపుణులు ఘంటాపథంగా చెబుతున్నారు. ఈ పెనుమార్పును ముందుగానే గుర్తించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కొత్తలోనే ఆ దిశగా వేగంగా అడుగులు వేశారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేయడానికి ఆయా పనులకు 2024 జూన్‌లో శంకుస్థాపన చేశారు. పదిహేను నెలలు తిరగక ముందే, అంటే 2025 సెప్టెంబర్‌లో 65 ఏటీసీలను ప్రారంభించారు. శిలాఫలకాలు, టెంకాయలు, శంకుస్థాపనలకు సంవత్సరాల తరబడి సాగదీసే సంస్కృతి చూసిన తెలుగు రాష్ట్రాల్లో ఇంతటి రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని ఒక ముఖ్యమంత్రి అనతికాలంలోనే పూర్తిచేయడం అసాధారణ విషయం. 65 ఏటీసీల్లో శిక్షణ పొందిన విద్యార్థులు ఇప్పటికే గొప్ప ఫలితాలు కనబరుస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టు నెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 2,572 మంది ఏటీసీ విద్యార్థులు వివిధ క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో పాల్గొనగా ఏకంగా 82 శాతం మందిని అంటే 2,113 విద్యార్థులను ప్రఖ్యాత యాపిల్, ఐటీసీ, ఎల్ & టీ, భారత్ డైనమిక్స్, ఐచర్, అపోలో, టాటా మోటార్స్, ష్నైడర్ ఎలక్ట్రిక్ వంటి మేటి సంస్థలు మంచి పారితోషికాలతో ఉద్యోగాల్లో చేర్చుకున్నాయి. రానున్న నెలల్లో ఇంకా కొన్ని వేల మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందనున్నారు. ఈ 65 ఏటీసీలతో పాటు మరో 54 ఏటీసీలు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. ఇదే విధంగా ఇండస్ట్రీ 4.0 సాంకేతికతకు అనుగుణంగా కోర్సులను ఆధునికీకరించి, ప్రాక్టికల్ శిక్షణతో విద్యార్థులకు మార్కెట్లో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను అందించాలని పారిశ్రామిక నిపుణుల సూచనల మేరకు తెలంగాణ ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యను బలపరుస్తూ పునర్వ్యవస్థీకరణ చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే సరికొత్త పరిపాలనా సంస్కరణలతో పాలిటెక్నిక్ కళాశాలలను 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' పరిధిలోకి తెస్తూ నూతనంగా ఏర్పాటైన 'శక్తి' శాఖకు అనుసంధానం చేయాలని నిర్ణయించింది. కానీ ప్రతిపక్ష పార్టీలు, వాటి వెనుక ఉన్న కొన్ని దుష్టశక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం విద్యార్థులను తప్పుదోవ పట్టించటం దురదృష్టకరం. శక్తి శాఖ పరిధిలోకి వెళ్తే ఇంజనీరింగ్‌లోకి లాటరల్ ఎంట్రీ ఆగిపోతుందని, ఫీజులు పెరుగుతాయని, పాలిటెక్నిక్ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడతారని చేస్తున్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదు. ఇవన్నీ కేవలం విద్యా సంస్కరణలను, రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడానికి సృష్టించిన దుష్ప్రచారాలు మాత్రమే. ఈ మార్పు వెనుక ప్రభుత్వ ఉద్దేశం పాలిటెక్నిక్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం కాదు, దానికి మరింత 'శక్తి'ని ఇవ్వడం. పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదివే ప్రతి విద్యార్థి కేవలం సర్టిఫికెట్లకే పరిమితం కాకుండా, చదువు పూర్తి కాగానే అత్యుత్తమ ప్యాకేజీలతో ఉద్యోగాల్లో స్థిరపడేలా చేయడమే ఈ శక్తి అసలు ధ్యేయం. దీంతో భవిష్యత్తులో భారీ డిమాండ్ ఉండే సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ పొందే పాలిటెక్నిక్ విద్యార్థులకు మంచి పునాది ఏర్పడుతుంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన తొలి ఆర్బిటాల్ రాకెట్ విక్రమ్--1 ప్రయోగం ఇటీవల విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లి చరిత్ర సృష్టించింది. ఈ విజయం వెనుక 1,300కు పైగా మెకానికల్, ఏరోస్పేస్, ఎలక్ట్రికల్ ఇంజనీర్లే ఉన్నారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీర్లు కాదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అవకాశాల గురించి వివిధ వేదికలపై ప్రస్తావిస్తూ వస్తున్నారు. అయితే, ఇండస్ట్రీ 4.0 సాంకేతిక శిక్షణ పొందిన విద్యార్థులకు రానున్న రోజుల్లో జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ వంటి దేశాల్లో భారీ స్థాయిలో డిమాండ్ ఉండగా, ఆయా దేశాల్లో అవసరమయ్యే భాషా పరిజ్ఞానం కలిగించేందుకు టాంకాం సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు చేపట్టింది. మన దేశంలోనూ ఈ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని నిపుణుల అంచనా. కొసమెరుపు ఏంటంటే ఈ శిక్షణ కలిగిన ఏటీసీ, పాలిటెక్నిక్ విద్యార్థులకు రానున్న కాలంలో ఇంజనీరింగ్ విద్యార్థులకంటే మెరుగైన జీతాలు ఉండే అవకాశం లేకపోలేదు. కళాశాలలు కేవలం సర్టిఫికెట్లు మాత్రమే ఇచ్చే నిరుద్యోగుల కర్మాగారాలుగా మారకూడదనే ఆలోచనతో ఈ పాలిటెక్నిక్ సంస్కరణలు ప్రతిపాదించారు. ఈ విధానంతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

# పురపోరుకు సర్కార్ ముందడుగు

**మొదటిపేజీ తరువాయి -** మేయర్‌గా ఎన్నుకోవాలి. పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఎన్నికైన కౌన్సిలర్లు వారిలో ఒకరినే మున్సిపల్ వైస్‌ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు. మేయర్, ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. పట్టణ స్థానిక సంస్థల్లో కొత్త పాలకవర్గాలు కొలువుతీరిన 15 రోజుల్లోగా డిప్యూటీ మేయర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికలకు మేయర్, ఛైర్మన్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఎన్నికల తేదీ, సమయాన్ని సభ్యులకు కనీసం మూడు రోజుల ముందు తెలియజేయాలి. ఎన్నిక నిర్వహించాలంటే సభ్యుల్లో కనీసం సగం మంది ప్రత్యేక సమావేశానికి హాజరుకావాలి. కోరం లేకపోతే ఎన్నిక వాయిదా వేస్తారు. మొదటి రెండు సమావేశాలకూ కోరం లేకపోతే మూడోసారి కోరంతో సంబంధం లేకుండా ఎన్నిక నిర్వహిస్తారు. ఈ పదవులకు ఒకే అభ్యర్థి నామినేషన్ దాఖలుచేసి, మరో సభ్యుడు ప్రతిపాదించి, ఇంకొకరు బలపరిస్తే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. కనీసం ఇద్దరు పోటీలో ఉంటే చేతులెత్తే విధానంలో ఓటింగ్ నిర్వహిస్తారు. ఇద్దరికి సమాన ఓట్లు వస్తే లాటరీ ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థులు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లేదా ఆయన నియమించిన వ్యక్తి జారీచేసిన అధికారిక అనుమతి పత్రాన్ని ఎన్నికల రోజు ఉదయం 10 గంటల్లోపు ఎన్నికల అధికారికి అందించాలి. గుర్తింపు పొందిన



పార్టీ తరఫున ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పార్టీ విప్‌ను ధిక్కరిస్తే సభ్యత్వం కోల్పోతారు. విప్ ధిక్కరించిన సభ్యులపై పార్టీ విప్ మూడు రోజుల్లో రాతపూర్వకంగా నివేదిక ఇవ్వొచ్చు. అనంతరం ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీచేసి 7 రోజుల్లో వివరణ తీసుకుంటారు. వివరణ పరిశీలించిన తర్వాత సభ్యత్వం కొనసాగాలా? రద్దు చేయాలా? అనే అంశంపై ఉత్తర్వులు జారీచేస్తారు. ఎన్నికకు నిర్దేశించిన రోజు ఇతర కారణాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించలేకపోతే ఆ మర్నాడే ఎన్నిక నిర్వహించాలి. ఆ రోజు ప్రభుత్వ సెలవు ఉన్నా ప్రక్రియ చేపట్టాలి. ఆ రోజూ ఎన్నిక జరగకపోతే విషయం రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించి తదుపరి తేదీ నిర్ణయించాలి. ఫలితాలు ప్రకటించాక సమావేశ నిర్వహణ వివరాలను మేయర్, ఛైర్మన్లు రికార్డులో నమోదుచేసి సంతకం చేయాలి. మెజారిటీ సభ్యులు ఆ రికార్డును ధ్రువీకరించాలి. డిప్యూటీ మేయర్, వైస్‌ఛైర్మన్ల పదవిలో ఆకస్మికంగా ఖాళీ ఏర్పడితే ఇదే విధానంలో ఖాళీలను 6 నెలల్లోపు విధిగా భర్తీ చేస్తారు. పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు 2026 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయిస్తూ సెప్టెంబరు 3 నాటికి వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాలు ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీఫై చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓటర్ల గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం కావటంతో పురపాలక శాఖ కమిషనర్ నుంచి అందిన ప్రతిపాదనల మేరకు 59 పట్టణ స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు కోసం 14 రోజుల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. రిజర్వేషన్ల ఖరారుకు ఈ ప్రక్రియను చేపడుతోంది. మరో 41 పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల విభజన ఆధారంగా ఓటర్ల జాబితాల రూపకల్పనను ప్రభుత్వం వేగవంతం చేసింది. వారం రోజుల్లో వాటిని ప్రచురిస్తామని ఓ ప్రకటనలో వెల్లడించింది. కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్న మరో 23 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి న్యాయస్థానాల నుంచి ఉత్తర్వులు విడుదలైన వెంటనే తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

# పురపోరుకు సర్కార్ ముందడుగు

**మొదటిపేజీ తరువాయి -** చేసింది. నగరపాలక సంస్థల్లో డిప్యూటీ మేయర్, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో వైస్ ఛైర్మన్ ఎన్నికలకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. నగరపాలక సంస్థల్లో ఎన్నికైన కార్పొరేటర్లు వారిలో ఒకర్ని చేతులెత్తే విధానంలో డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకోవాలి. పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఎన్నికైన కౌన్సిలర్లు వారిలో ఒకరినే మున్సిపల్ వైస్‌ఛైర్మన్‌గా ఎన్నుకుంటారు. మేయర్, ఛైర్మన్ ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. పట్టణ స్థానిక సంస్థల్లో కొత్త పాలకవర్గాలు కొలువుతీరిన 15 రోజుల్లోగా డిప్యూటీ మేయర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎన్నికలకు మేయర్, ఛైర్మన్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలి. ఎన్నికల తేదీ, సమయాన్ని సభ్యులకు కనీసం మూడు రోజుల ముందు తెలియజేయాలి. ఎన్నిక నిర్వహించాలంటే సభ్యుల్లో కనీసం సగం మంది ప్రత్యేక సమావేశానికి హాజరుకావాలి. కోరం లేకపోతే ఎన్నిక వాయిదా వేస్తారు. మొదటి రెండు సమావేశాలకూ కోరం లేకపోతే మూడోసారి కోరంతో సంబంధం లేకుండా ఎన్నిక నిర్వహిస్తారు. ఈ పదవులకు ఒకే అభ్యర్థి నామినేషన్ దాఖలుచేసి, మరో సభ్యుడు ప్రతిపాదించి, ఇంకొకరు బలపరిస్తే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. కనీసం ఇద్దరు పోటీలో ఉంటే చేతులెత్తే విధానంలో ఓటింగ్ నిర్వహిస్తారు. ఇద్దరికి సమాన ఓట్లు వస్తే లాటరీ ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ తరఫున పోటీచేసే అభ్యర్థులు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లేదా ఆయన నియమించిన వ్యక్తి జారీచేసిన అధికారిక అనుమతి పత్రాన్ని ఎన్నికల రోజు ఉదయం 10 గంటల్లోపు ఎన్నికల అధికారికి అందించాలి. గుర్తింపు పొందిన పార్టీ తరఫున ఎన్నికైన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు పార్టీ విప్‌ను ధిక్కరిస్తే సభ్యత్వం కోల్పోతారు. విప్ ధిక్కరించిన సభ్యులపై పార్టీ విప్ మూడు రోజుల్లో రాతపూర్వకంగా నివేదిక ఇవ్వొచ్చు. అనంతరం ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీచేసి 7 రోజుల్లో వివరణ తీసుకుంటారు. వివరణ పరిశీలించిన తర్వాత సభ్యత్వం కొనసాగాలా? రద్దు చేయాలా? అనే అంశంపై ఉత్తర్వులు జారీచేస్తారు. ఎన్నికకు నిర్దేశించిన రోజు ఇతర కారణాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించలేకపోతే ఆ మర్నాడే ఎన్నిక నిర్వహించాలి. ఆ రోజు ప్రభుత్వ సెలవు ఉన్నా ప్రక్రియ చేపట్టాలి. ఆ రోజూ ఎన్నిక జరగకపోతే విషయం రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదించి తదుపరి తేదీ నిర్ణయించాలి. ఫలితాలు ప్రకటించాక సమావేశ నిర్వహణ వివరాలను మేయర్, ఛైర్మన్లు రికార్డులో నమోదుచేసి సంతకం చేయాలి. మెజారిటీ సభ్యులు ఆ రికార్డును ధ్రువీకరించాలి. డిప్యూటీ మేయర్, వైస్‌ఛైర్మన్ల పదవిలో ఆకస్మికంగా ఖాళీ ఏర్పడితే ఇదే విధానంలో ఖాళీలను 6 నెలల్లోపు విధిగా భర్తీ చేస్తారు. పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు 2026 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయిస్తూ సెప్టెంబరు 3 నాటికి వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాలు ప్రచురించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీఫై చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓటర్ల గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశం కావటంతో పురపాలక శాఖ కమిషనర్ నుంచి అందిన ప్రతిపాదనల మేరకు 59 పట్టణ స్థానిక సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపు కోసం 14 రోజుల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. రిజర్వేషన్ల ఖరారుకు ఈ ప్రక్రియను చేపడుతోంది. మరో 41 పట్టణ స్థానిక సంస్థల్లో వార్డుల విభజన ఆధారంగా ఓటర్ల జాబితాల రూపకల్పనను ప్రభుత్వం వేగవంతం చేసింది. వారం రోజుల్లో వాటిని ప్రచురిస్తామని ఓ ప్రకటనలో వెల్లడించింది. కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్న మరో 23 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి న్యాయస్థానాల నుంచి ఉత్తర్వులు విడుదలైన వెంటనే తదుపరి చర్యలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది.

# ఆంధ్రప్రదేశ్‌లో 28 జడ్పీలు

**మొదటిపేజీ తరువాయి -** చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ రెండు వేర్వేరు జీవోలను విడుదల చేసింది. కొత్తగా ఏర్పాటయ్యే ఈ 28 జడ్పీల పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 660 మండల ప్రజాపరిషత్‌లు (ఎంపీపీ) ఉంటాయి. వీటి కార్యకలాపాల నిర్వహణ కోసం ప్రభుత్వం అదనంగా 15 సీఈఓ, 15 డిప్యూటీ సీఈఓ పోస్టులను సృష్టించింది. మిగిలిన మినిస్టీరియల్, సహాయక సిబ్బందిని ప్రస్తుతం ఉన్నవారి నుంచే హేతుబద్ధీకరించి కొత్త జడ్పీలకు కేటాయించనున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న 13 జిల్లా పరిషత్‌ల పదవీకాలం ఈ నెల సెప్టెంబరు 24వ తేదీతో ముగియనుంది. ఆ తర్వాత కొత్త జిల్లాల భౌగోళిక స్వరూపానికి అనుగుణంగా ఈ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియ అమల్లోకి వస్తుంది. ప్రతి జిల్లాకు ఒక జడ్పీ చొప్పున పనిచేస్తుంది. భవిష్యత్తులో ఏదైనా మండల పరిషత్ పునర్వ్యవస్థీకరణకు గురైతే, అందుకు అనుగుణంగా జడ్పీ పరిధిలోనూ మార్పులు జరుగుతాయని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# ఏపీ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌ఛార్జ్



**మొదటిపేజీ తరువాయి -** తప్పించి, ఆయన స్థానంలో మోహన్‌కు బాధ్యతలు అప్పగించింది. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం రాత్రి ఈ నియామకాలకు సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఏఐసీసీ కార్యదర్శిగా ఉన్న పీవీ మోహన్, గతంలో కేరళ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేశారు. తాజా మార్పులతో పాటు మరికొన్ని రాష్ట్రాలకు కూడా కొత్త ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సీనియర్ నేత సిరివెళ్ల ప్రసాద్‌కు మహారాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అదేవిధంగా, రాజస్థాన్ సీనియర్ నేత సచిన్ పైలట్‌కు పంజాబ్ ఇన్‌ఛార్జ్‌గా, ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ భగేల్‌కు అస్సాం ఇన్‌ఛార్జ్‌గా, రాజ్యసభ సభ్యుడు రణ్‌దీప్ సింగ్ సూర్జేవాలాకు గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు కేటాయించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా ఈ మార్పులు చేపట్టినట్లు తెలుస్తోంది.

# డీజీపీని ఉద్దేశిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేసిన కవిత

**మొదటిపేజీ తరువాయి -** వ్యవహరిస్తోందని, సదరు కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోకపోతే అంతర్జాతీయ స్థాయిలో ఈ ప్రభుత్వ పరువు తీస్తానని హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత, "డీజీపీ గారికి ఇద్దరు కోడళ్లు ఉన్నారు. వారిపై ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా? నాలాంటి ప్రజాప్రతినిధికే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటి?" అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఈ డీజీపీ బాధ్యతలు స్వీకరించాకే క్రైమ్ రేటు పెరిగిందని, గంజాయి విక్రయాలపై సిగ్గుచేటు వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారుల కాళ్లు పట్టుకున్న రేవంత్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక మూడేళ్ల పాలనలో వారిని పూర్తిగా విస్మరించారని కవిత ధ్వజమెత్తారు. ఉద్యమకారుల్లో ఉన్న నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందని, ఇక మిగిలింది ఆమరణ దీక్ష మాత్రమేనని స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లోనే ఉద్యమకారుల సంక్షేమంపై స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని తప్పుడు లెక్కలు చూపిన కాంగ్రెస్, ఇప్పుడు బీసీల కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# ధర్నాలు మాని అసెంబ్లీకి రండి

**మొదటిపేజీ తరువాయి -** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. రోడ్లపై అనవసర ధర్నాలు, మీడియా ముందు మాట్లాడటం మాని నేరుగా అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తాము ప్రతీదానికీ సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత జవాబుదారీతనంతో పనిచేస్తోందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని, కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందని గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళల ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని బీఆర్ఎస్, బీజేపీ నేతల కుటుంబ సభ్యులు కూడా వినియోగించుకోవడం లేదా? అని శ్రీధర్‌బాబు నిలదీశారు. బీఆర్ఎస్, బీజేపీలు కావాలనే కాంగ్రెస్‌పై విషం చిమ్ముతున్నాయని, ఈ దుష్ప్రచారాన్ని తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వయంగా అసెంబ్లీకి వచ్చి చర్చల్లో పాల్గొనాలని హితవు పలికారు. రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కేటీఆర్, హరీశ్‌రావులు.. గతంలో వారి ప్రభుత్వ హయాంలో ఇవే హామీలపై కేసీఆర్‌ను ఎందుకు ప్రశ్నించలేకపోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా వైఖరి మార్చుకోకపోతే, భవిష్యత్తులోనూ వీధుల్లోనే మిగిలిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** భాగంగా ఆ రాష్ట్ర సీఎం ప్రమోద్ సావంత్‌తో అమిత్ షా ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడిన అమిత్ షా, నక్సలిజాన్ని దేశం నుంచి ఏ విధంగా నిర్మూలించామో, అదే రీతిలో మత్తుపదార్థాల ముప్పును కూడా పూర్తిగా తుడిచిపెడతామని ధీమా వ్యక్తం చేశారు. 2014 కంటే ముందు



మాదకద్రవ్యాలపై పోరాటం చాలా చిన్నగా జరిగేదని గుర్తుచేశారు. అప్పటి ఏజెన్సీలు కేవలం చిన్న చిన్న నిందితులను పట్టుకోవడంతోనే సరిపెట్టుకునేవని, అయితే కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్‌పై పోరాటాన్ని జాతీయ భద్రతా ప్రాధాన్యతగా తీసుకున్నట్లు వివరించారు. ప్రధాని మోదీ హయాంలో జమ్మూకశ్మీర్ అభివృద్ధి, ప్రగతి పథంలో పయనిస్తోందన్న అమిత్ షా ఆర్టికల్ 370 రద్దు తర్వాత అక్కడ వేర్పాటువాద భావన గణనీయంగా తగ్గిపోయిందన్నారు. దేశ అంతర్గత భద్రతను మరింత మెరుగుపర్చడానికి కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్న అమిత్ షా ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడించిన నక్సలిజం ఇప్పుడు గతంగా మారిపోయిందని స్పష్టం చేశారు.

# 'దిమాగీ నక్సల్' పిల్ ఇచ్చా.. వాళ్లంతా బయటకొచ్చారు

**మొదటిపేజీ తరువాయి -** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విపక్ష నేతలపై మరోసారి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. తాను గతంలో ప్రయోగించిన 'దిమాగీ నక్సల్' పదాన్ని పునరుద్ఘాటిస్తూ, అది ఒక హోమియోపతి మాత్రలా పనిచేసి విమర్శకుల అసలు స్వరూపాన్ని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. నిన్న ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ప్రభుత్వ పాలనను, గత ప్రభుత్వాల పనితీరును పోల్చి చూపిస్తూ పదునైన విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. "ఎర్రకోట నుంచి నేను చేసిన ప్రసంగం మీరు విని ఉండొచ్చు. నేను ఎర్రకోట నుంచి 'దిమాగీ నక్సల్' అనే ఒక హోమియోపతి పిల్ ఇచ్చాను. హోమియోపతి సూత్రాల ప్రకారం, చికిత్స ప్రారంభించినప్పుడు మొదట్లో వ్యాధి మరింత తీవ్రమవుతుంది. అదే హోమియోపతి స్వభావం" అని వివరించారు. "అదేవిధంగా, నేను 'దిమాగీ నక్సల్' పిల్ ఇవ్వగానే, దిమాగీ నక్సల్స్ ఒక్కొక్కరుగా బయటకు రావడం మొదలుపెట్టారు. ఈ వ్యాధిని ప్రోత్సహిస్తున్న వారి అసలు రంగును ఇప్పుడు ప్రజలు కూడా చూస్తున్నారు" అని అన్నారు. గతంలో దేశం ఎదుర్కొన్న సంక్షోభాలను నాటి ప్రభుత్వాలు ఎదుర్కొన్న తీరును ప్రధాని తీవ్రంగా విమర్శించారు. "నేను మీకు చాలా విషయాలు చెప్పాను. 'ఇదేంటి? ఇది 140 కోట్ల మంది ప్రజలున్న దేశం. ఇది చాలా సులభం. మోదీ కొత్తగా ఏం చేశారు?' అని కొందరు అనుకోవచ్చు. కానీ అది నిజంగా అంత సులభమా? నేను మిమ్మల్ని మరోసారి పాత రోజుల్లోకి తీసుకెళ్లాలను కుంటున్నాను" అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. 2013 నాటి కేదార్‌నాథ్ విపత్తును ప్రస్తావిస్తూ.. "అప్పుడు యావత్ ప్రభుత్వం కకావికలమైంది. ఏం చేయాలో, ఎలా స్పందించాలో వారికి తెలియలేదు" అని గుర్తుచేశారు. అదేవిధంగా 2008లో వచ్చిన ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని కూడా అప్పటి ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కోలేకపోయిందని విమర్శించారు. "2008లో బ్యాంకింగ్ సంక్షోభం వచ్చినప్పుడు, నాటి ప్రభుత్వం ఏళ్ల తరబడి ఆ సంక్షోభం చాటున దాక్కునే ప్రయత్నం చేసింది. దాన్ని ఎదుర్కొనే ధైర్యం కూడా వారికి లేదు. భారతదేశ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ పతనం అంచుకు నెట్టబడింది" అని ఆయన పేర్కొన్నారు. తన ప్రభుత్వం ఎదుర్కొన్న సవాళ్లను వివరిస్తూ, వాటిని ఎలా ధైర్యంగా ఎదుర్కొన్నారో మోదీ వివరించారు. "మొదట ప్రపంచాన్ని స్తంభింపజేసిన కోవిడ్-19 మహమ్మారి వచ్చింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం మొదలైంది. వాణిజ్యం, సరఫరా గొలుసులు ఆయుధాలుగా మారాయి. పశ్చిమాసియాలో సంక్షోభం తలెత్తింది. ప్రతీసారి 'ఇక భారత్ నిలబడదు' అని అన్నారు. నన్ను నా అతిపెద్ద ఆరాధకులు (విమర్శకులు) అయితే 'ఇప్పుడు మోదీ చిక్కుకున్నాడు, పడిపోయాడు, ఇక అతన్ని అణిచివేస్తారు' అని సంతోషించారు. కానీ, నా దేశ ప్రజల ఆశీర్వాదాలకు ఎంత శక్తి ఉందంటే, భారత్ విఫలం కావాలని కోరుకునే వారి ప్రతి కోరిక నెరవేరడం లేదు" అని మోదీ వ్యాఖ్యానించారు. అప్పుడు విద్యార్థులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం 2014 లోక్‌సభ ఎన్నికలకు ముందు సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు ప్రధాని హోదాలో అదే వేదికపై నుంచి ప్రసంగించడం గమనార్హం.

# పుతిన్‌తో ట్రంప్ దూతల భేటీ

**మొదటిపేజీ తరువాయి -** ఇరు దేశాల మధ్య పరిస్థితులు చాలా సంక్లిష్టంగా ఉన్నాయన్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు, రష్యా-ఉక్రెయిన్ ఘర్షణకు ముగింపు పలికేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిరంతరం శ్రమిస్తున్నారని పుతిన్ కొనియాడారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడికి తన తరఫున అభినందనలు తెలపాల్సిందిగా అమెరికా రాయబారులకు పుతిన్ చెప్పారు. ఉక్రెయిన్ వివాదానికి సంబంధించిన అన్ని అంశాలపై సమగ్రంగా చర్చిస్తామని, రష్యా వైపు నుంచి తమ వాదనను బలంగా వినిపిస్తామని వెల్లడించారు. మాస్కో పర్యటన ముగిసిన వెంటనే విట్‌కాఫ్, కుష్నర్ బృందం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌కు పయనం కానుందని పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్- రాష్యా మధ్య ఉద్రిక్తతలు తారస్థాయిలో ఉన్న ప్రస్తుత తరుణంలో ఇలాంటి దౌత్యపరమైన సంప్రదింపులు ఎప్పుడూ ప్రయోజనకరమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చర్చల ప్రక్రియలో నాయకత్వం వహించే వారిపై నమ్మకం, విశ్వాసం అత్యంత కీలకమైనవని ఆయన నొక్కిచెప్పారు. అమెరికా ప్రతినిధి బృందంతో కలిసి పనిచేయడం పట్ల పుతిన్ సంతృప్తిని వ్యక్తం చేశారు. అమెరికా ప్రతినిధి బృందం మాస్కోలో ఎలాంటి భద్రతా ముప్పు లేకుండా సురక్షితంగా పర్యటించేందుకు వీలుగా రష్యా- ఉక్రెయిన్ వైమానిక దాడులను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరుతూ తమకు అధికారికంగా విజ్ఞప్తి అందినట్లు పుతిన్ తెలిపారు. ఇంటెలిజెన్స్ వర్గాలు, విదేశాంగ శాఖల ద్వారా ఈ అభ్యర్థన తమకు చేరిందని చెప్పారు. ఈ విజ్ఞప్తిని మన్నించి సెప్టెంబర్ 5 అర్ధరాత్రి నుంచి కీవ్ నగరంపై ఎలాంటి దాడులు జరగకుండా తాను ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేసినట్లు పుతిన్ స్పష్టం చేశారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందాన్ని కుదిర్చేందుకు తన అత్యుత్తమ చర్చల బృందమైన స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లను మాస్కో కీవ్‌లకు ప్రత్యేక దూతలుగా పంపినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారమే వెల్లడించారు. దౌత్య చర్చల్లో వారు నిపుణులని, ఈ సంక్షోభానికి ఒక మంచి పరిష్కారాన్ని రాబట్టగలరని తాను విశ్వాసంగా ఉన్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా రాయబారులతో సంప్రదింపులు జరుపుతున్న సమయంలో నగరాలపై వైమానిక దాడుల విషయంలో తాత్కాలిక కాల్పుల విరమణ పాటించడానికి ఉక్రెయిన్ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా కాల్పుల విరమణపై స్పందించారు. అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక రాయబారులతో తాను మాట్లాడానని, చర్చల్లో పాల్గొనే నగరాలపై రష్యా దాడులను నిలిపివేస్తే తాము కూడా కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటామని ప్రకటించారు. రష్యా ఆక్రమించుకున్న ఉక్రెయిన్ ప్రాంతాలు ఎవరి ఆధీనంలో ఉండాలనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. రష్యా మాత్రం తాను ఆక్రమించిన ప్రాంతాలపై పట్టు సడలించేది లేదని స్పష్టం చేస్తోంది. ఉక్రెయిన్ భవిష్యత్తులో నాటో కూటమిలో చేరకుండా తటస్థ వైఖరిని అవలంబించాలనేది రష్యా ప్రధాన డిమాండ్. ఉక్రెయిన్ భద్రతకు ఇది అతిపెద్ద సవాలుగా మారింది. భవిష్యత్తులో రష్యా నుంచి మళ్లీ దాడి జరగకుండా ఉక్రెయిన్‌కు అమెరికా, యూరప్ దేశాలు ఎలాంటి రక్షణ హామీలు ఇస్తాయనేది మరో ముఖ్యమైన అంశం. అమెరికా, పాశ్చాత్య దేశాలు విధించిన కఠినమైన ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయడం రష్యా తరఫున మరో కీలక డిమాండ్‌గా కనిపిస్తోంది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభానికి తెరదించే దిశగా అమెరికా ప్రత్యేక రాయబారులతో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జరిపిన చర్చలు నిర్మాణాత్మకంగా



జరిగినట్లు క్రెమ్లిన్ ప్రకటించింది. నూటికి నూరు శాతం విశ్వసనీయ వాతావరణంలో జరిగిందని క్రెమ్లిన్ ప్రతినిధి యూరి ఉషాకోవ్ వెల్లడించారు. ఈ అత్యున్నత స్థాయి సమావేశం దాదాపు మూడు గంటల పది నిమిషాలు జరిగినట్లు రష్యా వార్తా సంస్థ 'టాస్' నివేదించింది. ఉక్రెయిన్‌కు సంబంధించిన సమస్యలపై రాజకీయ, దౌత్యపరమైన పరిష్కారాలను కనుగొనేందుకు అమెరికాతో కలిసి పనిచేయడానికి మాస్కో సిద్ధంగా ఉందని పుతిన్ మరోసారి స్పష్టం చేసినట్లు ఉషాకోవ్ పేర్కొన్నారు. ప్రత్యేక సైనిక చర్య నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మారుతున్న పరిస్థితులపై రష్యా తరఫున ఒక స్పష్టమైన, సమగ్రమైన అంచనాను అమెరికా ప్రతినిధులకు వివరించినట్లు వెల్లడించారు. వతాము నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంలో పూర్తి విశ్వాసంతో ఉన్నామని, ఈ సంఘర్షణకు కారణాలైన అన్ని అంశాలను పూర్తిగా తొలగించాల్సిన అవసరం ఉందని పుతిన్ నొక్కిచెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. కేవలం ఉక్రెయిన్ సంక్షోభ పరిష్కారమే కాకుండా, భవిష్యత్తులో అమెరికా-రష్యా దేశాలకు ప్రయోజనం చేకూర్చే ఆర్థిక అంశాలు, భారీ స్థాయి ప్రాజెక్టుల గురించి కూడా ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు ఉషాకోవ్ వెల్లడించారు. ఈ భేటీ ఇరు దేశాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. భవిష్యత్తులోనూ రష్యా, అమెరికా దేశాధ్యక్షులు తమ వ్యక్తిగత సంప్రదింపులను కొనసాగించాలని, అదేవిధంగా విట్‌కాఫ్, కుష్నర్‌ల ద్వారా దౌత్యపరమైన సంభాషణలు మును ముందు కూడా సాగుతాయని ఇరువర్గాలు అంగీకారానికి వచ్చాయి.

సీమకిరణం కర్నూలు నంద్యాల తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్, ఎస్టీ వర్గీకరణ చేయాలి

లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

కెసి పెంచలయ్య యానాది



**నెల్లూరు, సెప్టెంబర్ 06, (సీమకిరణం న్యూస్):** యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ఎస్టీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని,లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యానాదుల సత్తా చాటుతామని రాష్ట్ర ప్రభుత్వానికి యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి. పెంచలయ్య యానాది హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని బీవినగర్ దగ్గర ఉన్న గిరిజన భవన్లో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య యానాది మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి అని,ప్రత్యేక కార్పొరేషన్,ఎస్టీ వర్గీకరణ కోసం వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తామని,అక్టోబర్ 2న గాంధీ విగ్రహం ఎదుట వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపడతామని,నవంబర్ 16న యానాదుల దూమ్, దాం కార్యక్రమం నిర్వహిస్తున్నామని,ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బాపట్ల బ్రహ్మయ్య,రాష్ట్ర కోశాధికారి చలంచర్ల పెద బ్రహ్మయ్య, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష,నీలం అంకమ్మ,పొన్నూరు అంకమరావు,మానికల మురళీ,తదితరులు,పాల్గొన్నారు.

# హోమ్ ఇంటీరియల్ అన్ని లభించే షోరూం "ఎంఎం ఇంటీరియర్ హబ్"

-ఈ షోరూంకు ప్రజలందరూ విచ్చేసి.. ఆదరించాలి

-ఎఎం ఇంటీరియర్ హబ్ షోరూం అధినేత సందాని, సమీనా





**నెల్లూరు,సెప్టెంబర్ 6,(సీమ కిరణం న్యూస్):** నెల్లూరు నగరంలోని పెద్ద బజార్ సెంటర్ దగ్గర అప్సర స్వీట్స్ పక్కన నూతన ఎఎం ఇంటీరియర్ హబ్ షోరూం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా లబ్బైక్ హజ్ అండ్ ఉమ్ర టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వీన్ పాల్గొని.. ఏఎం ఇంటీరియర్ హబ్ షోరూం అధినేత సందాని,సమీనా, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా నూతన ఎ ఎం ఇంటీరియర్ హబ్ షోరూంని ప్రారంభించారు. ఈ షోరూం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సయ్యద్ షబానా పర్వీన్ కి శాలువాతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎఎం ఇంటీరియర్ హబ్ షోరూం అధినేత సందాని, సమీనా మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని పెద్ద బజార్ సెంటర్ దగ్గర అప్సర స్వీట్స్ పక్కన నూతన ఎఎం ఇంటీరియర్ హబ్ షోరూంని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ షోరూంలో సీలింగ్లు,కిచెన్ హబ్,చిన్నిస్,మస్కిటో విండోస్,షూ స్టాండ్,అన్ని రకాల హార్డ్ వేర్ ఇంటీరియర్ అందుబాటులో ఉందని,365 రోజులు ఈ షోరూం అందుబాటులో ఉంటుందని,ఏది కొనుగోలు చేసిన 20శాతం ఆఫర్ అందుబాటులో ఉందని,ఫైనాన్స్ సౌకర్యం కూడా అందుబాటులోకి చేస్తామని,ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కొరకు 9247924748, 9959301038 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మస్తాన్,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లాలో గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

అనుమతులు పూర్తిగా ఉచితం.. నిబంధనలు తప్పనిసరి

రోడ్లు ఆక్రమించవద్దు... ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

సోషల్ మీడియా వదంతులను నమ్మొద్దు... పోలీసు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైమ్, సెప్టెంబర్ 06, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు, గణేష్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతమైన, సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజలకు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు సూచించారు. అవాంఛనీయ ఘటనలకు ఏమాత్రం తావులేకుండా అన్ని వర్గాల ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 14వ తేదీ నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, గణేష్ మండపాల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అమలు చేస్తోందని ఎస్పీ తెలిపారు. మండపాల ఏర్పాటుకు అవసరమైన అనుమతుల కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, అనుమతులు పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. గణేష్ మండపాల ఏర్పాటుకు అవసరమైన పోలీసు, అగ్నిమాపక, మున్సిపల్/పంచాయతీ, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అనుమతులను ఒకే వేదిక ద్వారా సులభంగా పొందేందుకు ప్రభుత్వం ganeshutsav.net వెబ్సైట్ను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.

### ఆన్లైన్లోనే గణేష్ మండపాల అనుమతులు...

గణేష్ ఉత్సవాల నిర్వహణకు దరఖాస్తు చేయదలచిన వారు గణేశ్ఉత్సవ్.ఇన్ వెబ్సైట్ను ఓపెన్ చేసి " న్యూ అప్లికేషన్ " అనే ఆప్షన్ను ఎంచుకోవాలని సూచించారు. మొదట దరఖాస్తుదారుడు తన మొబైల్ నంబర్ నమోదు చేయాలి. ఆ మొబైల్కు వచ్చిన ఓటిపిని నమోదు చేసిన అనంతరం దరఖాస్తుదారుని పేరు, చిరునామా, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు నమోదు చేయాలి. అదేవిధంగా మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధి, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ తేదీ, నిమజ్జనం చేసే ప్రదేశం, సమయం, నిమజ్జనానికి ఉపయోగించే వాహనం తదితర వివరాలను నమోదు చేసి దరఖాస్తును సమర్పించాలి. దరఖాస్తు సమర్పించిన అనంతరం ప్రత్యేకమైన యూనిక్ అప్లికేషన్ ఐడీ జనరేట్ అవుతుంది. అనంతరం సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తును పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

### ప్రతి మండపానికి క్యూ ఆర్ కోడ్ తప్పనిసరి...

అనుమతి మంజూరైన ప్రతి గణేష్ మండపానికి ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. నిర్వాహకులు అనుమతికి సంబంధించిన నిరభ్యంతర పత్రం ( ఏన్ ఓ సి), నియమ నిబంధనలతో కూడిన బుక్లెట్ను డౌన్లోడ్ చేసుకుని ప్రింట్ తీసి మండపంలో ఉంచాలని సూచించారు. గస్తీ పోలీసులు క్యూ ఆర్ కోడ్ను స్కాన్ చేసి మండపానికి సంబంధించిన అనుమతులను తనిఖీ చేస్తారని తెలిపారు. అందువల్ల ప్రతి అనుమతి పొందిన మండపం వద్ద క్యూ ఆర్ కోడ్ను స్పష్టంగా ప్రదర్శించడం తప్పనిసరి అని పేర్కొన్నారు.

### రోడ్లను ఆక్రమించవద్దు...

రోడ్లను ఆక్రమించేలా లేదా ప్రజలు, వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా గణేష్ మండపాలు ఏర్పాటు చేయరాదని ఎస్పీ స్పష్టం చేశారు. ట్రాఫిక్కు ఎటువంటి అంతరాయం కలగకుండా నిర్వాహకులు తగిన సంఖ్యలో వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా ఊరేగింపులు నిర్వహించరాదని తెలిపారు.

### ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి...

భద్రతా పరంగా ప్రతి గణేష్ మండపం వద్ద తాత్కాలిక సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద బాధ్యతాయుతంగా కొంతమంది కమిటీ సభ్యులు, వాలంటీర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

### విద్యుత్, అగ్ని ప్రమాదాలపై ప్రత్యేక జాగ్రత్తలు...

మండపాల్లో విద్యుత్ వైరింగ్ను సురక్షితంగా ఏర్పాటు చేయించుకోవాలని, షార్ట్ సర్క్యూట్లు, అగ్ని ప్రమాదాలకు తావులేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. మండపాల వద్ద తగినంత ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

### అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ వద్దు...

మండపాలు, నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా అధిక శబ్దం కలిగించే సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని ఎస్పీ హెచ్చరించారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టమ్స్ వినియోగించాలని సూచించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రార్థనా మందిరాలు, పోలీస్ స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నిత ప్రాంతాల వద్ద నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. మద్యం సేవించి అధిక శబ్దంతో సౌండ్ సిస్టమ్స్ పెట్టి డ్యాన్స్లు చేయడం ప్రమాదకరమని,



ఇటువంటి చర్యల వల్ల గుండెపోటు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇతరుల మనోభావాలకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడరాదని సూచించారు.

### సోషల్ మీడియా వదంతులను నమ్మవద్దు...

సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, నిర్ధారణ లేని వార్తలు, రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. ఏదైనా అనుమానం లేదా సమస్యలు తలెత్తితే వెంటనే స్థానిక పోలీసులను సంప్రదించి వాస్తవాలను నిర్ధారించుకోవాలని కోరారు.

### అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి...

కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ సబ్డివిజన్లలో శాంతియుత సమావేశాలు నిర్వహించి గణేష్ మండపాలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలను నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. జిల్లా ప్రజలు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, యువత, మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తినా, అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే డయల్--112, డయల్--100 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. కర్నూలు జిల్లా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అదే స్ఫూర్తితో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాబోయే రోజుల్లో బంగారం ధరలు తగ్గడానికి 5 కారణాలు.. అవేంటో తెలుసా..?

**Gold Price:** భారత మార్కెట్లోని మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్లో స్పాట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,54,425కు పడిపోయింది. అయితే రాబోయే రోజుల్లో బంగారం ధర పెరుగుతుందా లేదా తగ్గుతుందా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధర ఏ. బంగారం ధరలు ఇప్పటికే రికార్డు స్థాయికి చేరుకున్నాయి. ఆ తర్వాత మార్కెట్ కొద్దిగా సర్దుబాటు చేసుకుంది. అయినప్పటికీ, బంగారం మార్కెట్లో అస్థిరత తగ్గలేదు. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ ఫ్యూచర్స్లో బంగారం ధర ఒకప్పుడు ఔన్సుకు $4,413 కంటే తక్కువకు పడిపోయింది. కానీ తర్వాత కోలుకుని మళ్లీ $4,4780 వద్ద ట్రేడ్ అయింది. ఈ ధర సుమారు రూ. 13,587గా ఉంది. మరోవైపు, భారత మార్కెట్లోని మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్లో స్పాట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 1,54,425కు పడిపోయింది. అయితే రాబోయే రోజుల్లో బంగారం ధర పెరుగుతుందా లేదా తగ్గుతుందా? నిపుణుల అభిప్రాయం ప్రకారం, భవిష్యత్తులో బంగారం ధర ఏ దిశలో పయనిస్తుందో నిర్ణయించే 5 అంశాలు ఉన్నాయి. యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల పెంపులు, తగ్గుదలలు: ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను మారుస్తుందా లేదా అనే దానిపై చాలా ఆధారపడి ఉంటుంది. మార్కెట్ గమనిస్తున్నది ఇదే. వడ్డీ రేట్ల కోతకు అవకాశం ఉండటం బంగారంకు సానుకూలం. అయితే, అమెరికా కఠినమైన ఆర్థిక విధానాలు బంగారంపై ఒత్తిడిని కలిగించవచ్చు. అమెరికా డాలర్, ట్రెజరీ దిగుబడి: డాలర్ బలహీనపడటం, యూఎస్ ట్రెజరీ బాండ్ల రాబడులు తగ్గడం సాధారణంగా బంగారం ధరను పెంచే అవకాశం ఉంది. దీనికి విరుద్ధంగా, డాలర్ బలపడి రాబడులు పెరిగితే ఆ లోహం ధర తగ్గుతుంది. అమెరికా ఆర్థిక డేటా: రాబోయే రోజుల్లో యూఎస్ వ్యవసాయేతర వేతనాల నివేదిక, నిరుద్యోగ రేటు, ద్రవ్యోల్బణం డేటా మార్కెట్కు చాలా ముఖ్యమైనవి. ఉపాధి మార్కెట్ బలహీనంగా ఉంటే, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచే అవకాశం తక్కువగా ఉంటుంది. అంటే, వడ్డీ రేట్లు తక్కువగానే ఉంటాయి. ఇలా జరిగితే, బంగారం ధర పడిపోతుంది. కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు, భౌగోళిక రాజకీయ ప్రమాదాలు: వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు ఆయా దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికి భారీ మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేస్తాయి. ఇక యుద్ధం లేదా ఏదైనా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత ఏర్పడినప్పుడు, బంగారం ధర పెరుగుతుంది. కరెన్సీ ధరలు, దేశీయ డిమాండ్: భారత రూపాయి బలహీనపడటం కొనసాగితే, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర స్థిరంగా ఉన్నప్పటికీ, భారత మార్కెట్లో బంగారం ధర పెరగవచ్చు. పండుగలు, వివాహాల సీజన్లలో బంగారు ఆభరణాలకు డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా, మార్కెట్లో బంగారం ధర కొంతమేర హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి

సత్ప్రవర్తనతో జీవించాలి

ఎస్సై నాగార్జున



**ప్యాపిలి, సెప్టెంబర్ 6 (సీమ కిరణం న్యూస్):** ప్యాపిలి పోలీస్స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఎస్సై నాగార్జున ఆదివారం రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున మాట్లాడుతూ నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని తెలిపారు. రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు ఇకపై ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా దూరంగా ఉండాలని సూచించారు. సత్ప్రవర్తనతో జీవిస్తూ కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా ఉండాలని, నేర ప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని హితవు పలికారు. భవిష్యత్తులో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా పోలీసులకు సహకరించాలని ఎస్సై నాగార్జున సూచించారు.

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**నెల్లూరు, సెప్టెంబరు 06, (సీమకిరణం న్యూస్):** నెల్లూరు నగరంలోని పి. ఎన్.ఏం.హైస్కూలు నందు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నగరములోని పెద్దబజార్ నందుగల లబ్బైక్ హజ్ అండ్ ఉమ్ర టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వీన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సయ్యద్ షబానా పర్వీన్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే తల్లితండ్రులతో పాటు పిల్లలను సరైన మార్గంలో నడిపించే వారు భగవంతుడితో సమానులైన ఉపాధ్యాయులేనని అన్నారు.నేడు వారి సేవలను కొనియాడడం ఒక పూర్వ విద్యార్థిగా సంతోషిస్తున్నానీ అన్నారు.

# పల్లెకు పోలీసు భరోసా మాధవరంలో సీఐ పల్లె నిద్ర

ప్రజల సమస్యలు తెలుసుకున్న

సీఐ వెంకట రామిరెడ్డి





**ప్యాపిలి, సెప్టెంబర్ 6 (సీమ కిరణం న్యూస్):** ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకునే లక్ష్యంతో ప్యాపిలి సీఐ వెంకట రామిరెడ్డి మాధవరం గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో రాత్రి బస చేసిన ఆయన స్థానిక ప్రజలతో మమేకమై గ్రామంలోని సమస్యలు, శాంతిభద్రతల పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు. ప్రజలకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, వారి భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని సీఐ వెంకటరామిరెడ్డి తెలిపారు. గ్రామాల్లో పల్లె నిద్ర వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు



**డోన్ టౌన్, సెప్టెంబర్ 06,(సీమ కిరణం న్యూస్):** రౌడీ షీటర్లు అందరు తమ ప్రవర్తన మార్చుకోక పోతే కఠిన చర్యలు తప్పవని డోన్ పట్టణ సి ఐ ఇంతియాజ్ బాషా హెచ్చరిక చేశారు, స్థానిక డోన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఉదయం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా సి ఐ ఇంతియాజ్ బాషా మాట్లాడుతూ జరగబోయే ఎన్నికలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినా, శాంతి భద్రతలు భంగం చేస్తున్నారని తెలిసిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని సి ఐ ఇంతియాజ్ బాషా హెచ్చరిక చేశారు, ఎన్నికలు ప్రశాంతంగా జరగాలిలని , మంచి వాతావరణంలో జరగాలని అందుకు మీరు అనుగుణంగా గౌరవప్రదమైన పౌరులుగా మెలగనీ సి ఐ ఇంతియాజ్ హితవు పలికారు,

# కొత్త బాలెనో కేవలం రూ. 6.10 లక్షలకే.. అద్భుతమైన డిజైన్.. అదిరిపోయే ఫీచర్స్!

**New Maruti Baleno:** ఈ కారులోని 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్ లీటరుకు సుమారు 22.35 నుండి 22.94 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇక జచీ+ వేరియంట్ అయితే లీటరుకు సుమారు 30.61 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. సులభంగా పార్కింగ్ చేయడానికి ఇందులో 360-డిగ్రీ కెమెరా. మారుతి సుజుకి తన ప్రముఖ హ్యాచ్బ్యాక్ కారు బాలెనో కొత్త ఫేస్లిఫ్ట్ మోడల్ను మార్కెట్లో విడుదల చేసింది. ఈ కారును-ాణూూ టెక్నాలజీ, అద్భుతమైన డిజైన్, 1.2 లీటర్ ఇంజన్ వంటి అనేక ప్రత్యేక ఫీచర్లతో ప్రారంభించారు. అన్నింటికన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ కారు ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర కేవలం రూ. 6.10 లక్షలు మాత్రమే. దీని కారణంగా, ఈ ప్రీమియం హ్యాచ్బ్యాక్ కారు వినియోగదారులకు చాలా తక్కువ బడ్జెట్లో అందుబాటులోకి వచ్చింది.

### మారుతి బాలెనో కేవలం రూ. 6.10 లక్షలకే..

కొత్త బాలెనో ఫేస్లిఫ్ట్లో కొన్ని ప్రధాన మార్పులు చోటుచేసుకున్నాయి. కారు ముందు గ్రిల్ను పూర్తిగా మార్చారు. దీనివల్ల మొదటి చూపులోనే ఇది కొత్త డిజైన్లా కనిపిస్తుంది. దీనికి కొత్త హెడ్ల్యాంప్లు, సింగిల్-పేన్ సన్రూఫ్ వంటి ఫీచర్లను అందించారు. ఇది కాకుండా, ఇందులో 10.1-అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, వైర్లెస్ ఫోన్ ఛార్జర్ వంటి ఆధునిక టెక్నాలజీని కూడా పొందుపరిచారు. దీని కారణంగా, బ్లైండ్ స్పాట్ వార్నింగ్, రియర్ క్రాస్ ట్రాఫిక్ అలర్ట్, సేఫ్ డ్రైవ్ అలర్ట్ వంటి అనేక భద్రతా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. మారుతి సుజుకి ఇప్పుడు భారతదేశంలో కార్ల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తోంది. దీనికి ఉదాహరణగా, డిజైర్, బ్రెజ్జా ఫేస్లిఫ్ట్ వంటి కార్ల భద్రతా నాణ్యతను ఇప్పటికే మెరుగుపరిచారు. ఇప్పుడు కొత్త బాలెనో ఫేస్లిఫ్ట్లో కూడా 6 ఎయిర్బ్యాగ్లు,-ాదీూ, జదీణ, జుూజ, హిల్ హోల్డ్ అసిస్ట్ వంటి అనేక భద్రతా ఫీచర్లను అందించారు.

### ఇంజన్ ఎలా ఉంది?

కొత్త బాలెనో ఫేస్లిఫ్ట్ ఇంజన్లో ఎలాంటి పెద్ద మార్పులు జరగలేదు. ఇది ప్రస్తుత బాలెనోలో ఉన్న అదే 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్ను ఉపయోగిస్తుంది. ఈ ఇంజన్ 90 ప్త్రజూ పవర్, 113 చీఎ టార్క్ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్,-ామీ గేర్బాక్స్ ఆప్షన్లతో వస్తుంది. జచీ+ వేరియంట్ కూడా అందుబాటులో ఉంది. కానీ అది కేవలం 5-స్పీడ్ మాన్యువల్ గేర్బాక్స్తో మాత్రమే వస్తుంది.

### మైలేజ్, 360-డిగ్రీల కెమెరా

ఈ కారులోని 1.2-లీటర్ పెట్రోల్ ఇంజన్ లీటరుకు సుమారు 22.35 నుండి 22.94 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. ఇక జచీ+ వేరియంట్ అయితే లీటరుకు సుమారు 30.61 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. సులభంగా పార్కింగ్ చేయడానికి ఇందులో 360-డిగ్రీ కెమెరా, అలాగే డ్రైవర్ దృష్టిని రోడ్డు నుండి మరల్చకుండా వేగం, ఇతర సమాచారాన్ని చూసేందుకు 'హెడ్స్-అప్ డిస్ప్లే' కూడా ఉన్నాయి.

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# సరికొత్త శిఖరాలకు సూచీలు



### 23,000కు చేరువలో నిఫ్టీ
### మళ్లీ 75,000 ఎగువన సెన్సెక్స్
### మార్కెట్లకు ఆర్‌బీఐ డివిడెండ్ జోష్

ముంబై: స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం సరికొత్త ఉన్నత శిఖరాలను అధిరోహించాయి. గత ఆర్థిక సంవత్సరానికిగాను ఆర్‌బీఐ కేంద్ర ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో డివిడెండ్ ప్రకటించడం మార్కెట్ వర్గాల్లో ఉత్సాహం పెంచింది. బ్యాంకింగ్, ఆయిల్ అండ్ గ్యాస్, ఆటో షేర్లలో మదుపరులు భారీగా కొనుగోళు జరిపారు. దాంతో సెన్సెక్స్ 1,196.98 పాయింట్ల లాభంతో 75,418.04 వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠ ముగింపును నమోదు చేసింది. ఈ జనవరి 29 తర్వాత ఒక రోజులో సూచీకిది అతిపెద్ద లాభం. అంతేకాదు, ఒకదశలో సెన్సెక్స్ 1,278.85 పాయింట్ల వరకు ఎగబాకి 75,499.91 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డునూ నమోదు చేసింది. నిఫ్టీ విషయానికొస్తే ఒకదశలో 395.8 పాయింట్లు పెరిగి 22,993.60 వద్ద సరికొత్త ఇంట్రాడే గరిష్ఠాన్ని, చివరికి 369.85 పాయింట్ల లాభంతో 22,967.65 వద్ద ఆల్‌టైం రికార్డు ముగింపును నమోదు చేసింది. కొనుగోళ్ల జోరుతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.28 లక్షల కోట్లకు పైగా పెరిగి సరికొత్త జీవనకాల గరిష్ఠ స్థాయి రూ.420.22 లక్షల కోట్లకు (5.05 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. అలాగే, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటైజేషన్ తొలిసారిగా 5 లక్షల కోట్ల డాలర్ల (రూ.416.57 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది. ఛానల్ ఫాలో అవ్వండి30లో 27 లాభపడ్డాయ్.. : సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 27 లాభపడ్డాయి. ఎల్ అండ్ టీ షేరు 3.64 శాతం వృద్ధితో సూచీ టాప్ గెయి నర్‌గా నిలిచింది. ఎం అండ్ ఎం, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకీ షేర్లు సైతం మూడు శాతానికి పైగా పెరిగాయి.

### అదానీ షేర్లు జిగేల్

వరుసగా రెండో రోజూ అదానీ గ్రూప్ షేర్లు ర్యాలీ తీశాయి. గ్రూప్ ప్రధాన కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 8 శాతం పుంజుకుంది. ఈ కంపెనీని సెన్సెక్స్‌లో చేర్చవచ్చన్న అంచనాలు ఇందుకు దోహదపడ్డాయి. కాగా, ఎన్‌డీటీవీ 7.56 శాతం, అదానీ పోర్ట్స్ 4.72 శాతం, ఏసీసీ 2.86 శాతం, అదానీ పవర్ 2.79 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 2.30 శాతం, అంబుజా సిమెంట్స్ 2.09 శాతం, అదానీ విల్మర్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ షేర్లు ఒక శాతానికి పైగా పెరిగాయి. దాంతో గ్రూప్‌లోని 10 లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17.23 లక్షల కోట్లకు చేరుకుంది. బుధవారం గ్రూప్ మార్కెట్ క్యాప్ 20,000 కోట్ల డాలర్ల (రూ.16.9 లక్షల కోట్లు) మైలురాయిని దాటింది.

### సెన్సెక్స్‌లోకి అదానీ ఎంటర్‌ప్రైజెస్

తొలిసారిగా అదానీ గ్రూప్ కంపెనీ సెన్సెక్స్‌లో చోటు దక్కించుకోబోతోంది. సెన్సెక్స్ జాబితా నుంచి విప్రోను తొలగించి, దాని స్థానంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్‌ను చేర్చే అవకాశం ఉంది. శుక్రవారం నిర్వహించనున్న అర్ధ వార్షిక సమీక్షలో బీఎస్ఈ ఈ విషయాన్ని ప్రకటించే అవకాశం ఉంది. జూన్ 21న సెన్సెక్స్ కంపెనీల సర్దుబాటు అమలులోకి రానుంది.

### గో డిజిట్ షేరు తొలిరోజు వృద్ధి 12 శాతం

గో డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ గురువారం షేర్లను స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో లిస్టింగ్ చేసింది. ఐపీఓ ధర రూ.272తో పోలిస్తే, బీఎస్ఈలో కంపెనీ షేరు 3.34 శాతం ప్రీమియంతో రూ.281.10 వద్ద లిస్టయింది. ఒకదశలో 15.44 శాతం వరకు పెరిగి రూ.314 స్థాయికి చేరిన షేరు ధర చివరికి 12.40 శాతం లాభంతో రూ.305.75 వద్ద ముగిసింది. తొలిరోజు ట్రేడింగ్ ముగిసేసరికి కంపెనీ మార్కెట్ విలువ రూ.28,043.46 కోట్లుగా నమోదైంది.

### భారీగా తగ్గిన బంగారం, వెండి

దేశీయంగా బంగారం ధరలు వరుసగా రెండో రోజూ తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్లు) బంగారం ధర గురువారం రూ.1,050 తగ్గి రూ.73,550 వద్దకు దిగివచ్చింది. కిలో వెండి సైతం రూ.2,500 తగ్గుదలతో రూ.92,600కు పరిమితమైంది. అంతర్జాతీయంగా వీటి ధరలు తగ్గడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ కమోడిటీ ఎక్స్ఛేంజ్ సెంటర్‌లో ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం మళ్లీ 2,400 డాలర్ల దిగువకు పడిపోయింది. ఒకదశలో రేటు 42 డాలర్లు తగ్గి 2,375 డాలర్ల వద్ద ట్రేడైంది. వెండి సైతం 30.80 డాలర్లకు దిగివచ్చింది.

### స్టెరిలైట్ వ్యాపార విభజనకు ఆమోదం

విద్యుత్ సరఫరా వ్యాపారాన్ని విభజించేందుకు తమ వాటాదారులు ఆమోదం తెలిపారని స్టెరిలైట్ పవర్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ (ఎస్‌టీపీఎల్) వెల్లడించింది. విభజించిన ట్రాన్స్‌మిషన్ వ్యాపారాన్ని స్టెరిలైట్ గ్రిడ్ 5 లిమిటెడ్‌లో చేర్చనున్నారు. గ్లోబల్ ప్రొడక్ట్స్, ఈపీసీ సేవల విభాగాలు మాత్రం ఎస్‌టీపీఎల్ పరిధిలో కొనసాగనున్నాయి.

# శాంసంగ్ చరిత్రలో భారీ సమ్మె!!




శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం చరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతన పెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలం కావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్ కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్క రోజు సమ్మె జరిగింది. తాజాగా జూలై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్ కు 38 కిలోమీటర్ల దూరంలోని హ్వాసియోంగ్ లోని శాంసంగ్ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5,000 మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్ కుక్ బ్లూమ్ బర్గ్ న్యూస్ కు తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కన పెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3% వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదట చెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28,000 మందికి పైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సెమీకండక్టర్ సిబ్బందికి ప్రథమార్ధం పనితీరు సంబంధిత బోనస్ లను ప్రకటించడం ద్వారా కార్మికుల స?మ్మె ప్రయత్నాన్ని భగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కాని వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75% గతంలో సాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగా ఉంది. కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత చైర్మన్, ప్రస్తుత అధినేత జే వై లీ తండ్రి లీ కున్ హీ యూనియన్లు ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు. ఇప్పుడు నేషనల్ శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ యూనియన్ అనేది సుమారు 28,000 మందికి పైగా కార్మికులతో కంపెనీ యూనియన్లలో కెల్లా అతి పెద్దది.

# ఇండిగో లాభాలు రెట్టింపు




ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తేఇండిగో లాభాలు రెట్టింపున్యూఢిల్లీ: ఇండిగో కంపెనీ 2023-24 ఆర్థిక సంవత్స రం నాలుగో త్రైమాసికం లో రూ.17,825.3 కోట్ల ఆదాయంపై రూ.1,894.8 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయం 26 శాతం మాత్రమే పెరిగినా, నికర లాభం మాత్రం మాత్రం రెండు రెట్లకుపైగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొత్తానికి కంపెనీ రూ.71,200 కోట్ల ఆదాయంపై రూ.8,172.5 కోట్ల నికర లాభం ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం అన్ని త్రైమాసికాల్లోనూ లాభాలు నమోదు చేసినట్టు కంపెనీ సీఈఓ పీటర్ ఎల్బర్స్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రద్దీగా ఉండే మార్గాల్లో బిజినెస్ క్లాస్ ప్రవేశపెట్టబోతున్నట్టు కంపెనీ తెలిపారు.

### మా కంపెనీకి జీతాలు పెరిగినయ్..'
# ఉద్యోగులకు ఎయిర్ ఇండియా

ఎయిర్ ఇండియా ఉద్యోగులకు ఆ కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా గురువారం తన ఉద్యోగులకు వార్షిక జీతాల పెంపును ప్రకటించింది. అలాగే పైలట్లకు వార్షిక పనితీరు బోనస్‌ను కూడా ప్రవేశపెట్టింది. వార్షిక జీతాల పెంపు ఏప్రిల్ 1,2024 నుంచి అమలు కానున్నట్లు ఎయిర్ ఇండియా సీహెచ్‌ఆర్ఓ రవీంద్ర కుమార్ జీపీ ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ వ్యక్తిగత పనితీరు ఆధారంగా బోనస్ ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో, ఎయిర్‌లైన్ వృద్ధి, పరివర్తనకు బలమైన పునాదులు వేయడంలో కీలక మైలురాళ్లను సాధించిందని %జ.=హ% రవీంద్ర కుమార్ తెలిపారు. ప్రయాణంలో భాగంగా, ఎయిర్ ఇండియా సమకాలీన వార్షిక పనితీరు అంచనా ప్రక్రియ రైజ్‌ను ప్రవేశపెట్టిందని.. ఉద్యోగుల కోసం సరళీకృత, మార్కెట్-పోటీ, ఉత్పాదకత-ఆధారిత పరిహార నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. కాగా 2023లో, వారసత్వ ఉద్యోగులకు పరిహారం, ఒప్పంద పునర్నిర్మాణం మాత్రమే జరిగింది. 2022 చివరిలో ప్రకటించిన ఐదు సంవత్సరాల పరివర్తన ప్రణాళిక కింద ఎయిర్ ఇండియా ఎయిర్‌లైన్స్ తనను తాను పునరుద్ధరించుకునే ప్రక్రియలో ఉంది. రెండేళ్ల క్రితం నష్టాల్లో ఉన్న విమానయాన సంస్థను టాటా గ్రూప్ టేకోవర్ చేసినప్పటి నుంచి ఎయిర్ ఇండియా సిబ్బందికి ఇది తొలి మదింపు ప్రక్రియఉద్యోగులలో పనితీరు-ఆధారిత, ప్రతిభ ఆధారిత గుర్తింపు సంస్కృతిని పెంపొందించడానికి పెద్ద ప్రయత్నాలలో భాగంగా ప్రతిభను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ఎయిర్ ఇండియా వేతన పెంపులను అందజేస్తోందని ఒక నివేదిక పేర్కొంది. కొత్త పనితీరు నిర్వహణ వ్యవస్థ (%=అంవ.హా×%) ఆధారంగా వార్షిక అంచనాలు, గ్రౌండ్ స్టాఫ్, క్యాబిన్ సిబ్బంది, పైలట్‌లతో సహా డిసెంబర్ 31, 2023కి ముందు చేరిన ఉద్యోగులందరికీ అందించింది కంపెనీ. ప్రస్తుతం ఎయిర్ ఇండియాలో దాదాపు 18,000 మంది ఉద్యోగులు ఉన్నారు. ఎయిర్ ఇండియా ప్రయాణికులకు ఊరట..విధుల్లో చేరిన సిబ్బంది2023-24 ఆర్థిక సంవత్సరానికి ఫిక్స్‌డ్ పే పెరగడంతో పాటు, కంపెనీ, వ్యక్తిగత పనితీరు ఆధారంగా ఎయిర్‌లైన్ తన పైలట్‌లకు వార్షిక లక్ష్య పనితీరు బోనస్‌ను ప్రవేశపెట్టినట్లు నివేదిక పేర్కొంది. టాటా గ్రూప్‌లో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, కనెక్ట్ (గతంలో ఎయిర్ ఏషియా ఇండియా), విస్తారా అనే నాలుగు విమానయాన సంస్థలు ఉన్నాయి.

# దేశంలో విరివిగా పెరిగిన చేపల వినియోగం తాజా అధ్యయనంలో వెల్లడి



కాలం మారుతున్నా కొద్దీ ప్రజల ఆహార, అభిరుచుల్లో కూడా మార్పులు వస్తున్నాయి. గత పదిహేనేళ్ల కాలంలో దేశంలో చేపల వినియోగం 81 శాతం పెరిగింది. 2005లో 4.9 కిలోలుగా ఉన్న వార్షిక తలసరి వినియోగం 2021 నాటికి 8.89 కిలోలకు పెరిగినట్లు తాజాగా జరిగిన అధ్యయనం వెల్లడించింది. భారత వ్యవసాయ పరిశోధన సంస్థ లాంటి ప్రభుత్వ విభాగాలతో కలిసి వరల్డ్ ఫిష్, ది ఇంటర్నేషనల్ ఫుడ్ పాలసీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఈ అధ్యయనం చేసింది. 2005-06 నుంచి 2020-21 నడుమ జరిగిన ఈ అధ్యయనంలో.. దేశంలో చేపల ఉత్పత్తి కూడా రెట్టింపై 14.164 మిలియన్ టన్నులకు చేరినట్లు తేలింది. దేశీయ వినియోగం 2005-2006లో 82.36 శాతం ఉండగా, 2019-2020 నాటికి 83.65 శాతానికి చేరింది. మిగతా మొత్తం ఆహారేతర అవసరాలకు, ఎగుమతులకు ఉపయోగించినట్లు వెల్లడైంది. ఇదిలావుంటే.. స్థానిక వినియోగానికి చేపలు, చేపల ఉత్పత్తుల దిగుమతి కూడా గణనీయంగా పెరిగినట్లు ఈ అధ్యయనం పేర్కొంది. స్థానికంగా లభించే, దిగుమతి చేసుకున్న చేపలను పరిగణనలోకి తీసుకుంటే.. దేశీయ మార్కెట్లో వినియోగించే చేపల మొత్తం పరిమాణం 120 శాతం పెరిగి 5.428 మిలియన్ టన్నుల నుంచి 11.924 మిలియన్ టన్నులకు పెరిగింది. తాజా అధ్యయనం ప్రకారం.. త్రిపురలో అత్యధికంగా చేపల వినియోగదారులు 99.35% ఉన్నారు. ఇక హర్యానాలో అత్యల్పంగా 20.55% మంది మాత్రమే చేపలను ఆహారంగా తీసుకుంటున్నారు. తూర్పు, ఈశాన్య రాష్ట్రాలతోపాటు తమిళనాడు, కేరళ, గోవాలలో చేపలు తినే జనాభా 90 శాతానికి పైగా ఉంది. ఉత్తరాది రాష్ట్రాలైన పంజాబ్, హరియాణా, రాజస్థాన్‌లలో ఈ గణాంకాలు 30 శాతం కంటే తక్కువగా ఉన్నాయి. కేరళ (53.5%), గోవా (36.2%) రాష్ట్రాల్లో రోజూ చేపలే తినేవారు ఎక్కువగా ఉన్నారు. వారానికి ఒకరోజు చేపలు తినేవారు అస్సాం, త్రిపుర రాష్ట్రాల్లో అధికంగా 69 శాతం చొప్పున ఉన్నారు. దేశంలో వార్షిక తలసరి చేపల వినియోగం 2029 2030 నాటికి 19.8 కిలోలకు పెరుగుతుందని తాజా అధ్యయనం అంచనా వేసింది. మొత్తానికి ప్రపంచవ్యాప్తంగా జనాభా వృద్ధిరేటు కంటే చేపల వినియోగం వేగంగా పెరుగుతున్నట్లు పేర్కొంది. ప్రజల్లో ఆరోగ్యస్పృహ విస్తరించడం ఇందుకు కారణంగా పరిశోధకులు అంచనా వేశారు. భారత్‌లో చేపలకు పెరుగుతున్న డిమాండుతో ప్రపంచంలో చేపలను అత్యధికంగా వినియోగిస్తున్న మూడో దేశంగా ఉన్నదని, అయితే ప్రపంచవ్యాప్తంగా చేపల సగటు వినియోగంతో పోల్చితే మనమింకా వెనుకబడే ఉన్నామని %×జూ=% డైరెక్టర్ జనరల్ హిమాంశు పాఠక్ తెలిపారు.

# ఇక టాటాసన్స్ కంట్రోల్‌లోనే 'టాటా ప్లే'..!




టాటా సన్స్ అనుబంధ సంస్థ టాటా ప్లేలో తన వాటాను పెంచుకున్నది. మరోవైపు ఇందులో భాగస్వామ్య సంస్థగా ఉన్న మరో ఎంటర్ టైన్ మెంట్ సంస్థ డిస్నీ.. టాటా ప్లేలో పూర్తి వాటాలను టాటా సన్స్‌కు అప్పగించేందుకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు, అమెరికా కేంద్రంగా పని చేస్తున్న వాల్ట్ డిస్నీ.. భారత్‌లో తన కార్యకలాపాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ సారథ్యంలోని జియోలో విలీనం చేస్తున్నది. ఆ వ్యాపారాలపై కేంద్రీకరించేందుకే టాటా ప్లేలోని తన పూర్తి వాటాలను డిస్నీ వదిలేసుకున్నది. టాటా ప్లేలో టాటా సన్స్ తన వాటాను గత నెలలో 70 శాతానికి పెంచేసుకున్నది. సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడుల సంస్థ టెమాసెక్ నుంచి 100 మిలియన్ డాలర్లకు 10 శాతం వాటా సొంతం చేసుకుంది. దీని తర్వాత టాటా ప్లే, టాటా గ్రూప్ మధ్య 70:30 జాయింట్ వెంచర్ గా మారిపోయింది. తాజాగా చేసుకున్న ఒప్పందం ప్రకారం టాటా ప్లేలోని మిగతా 30 శాతం వాటాలనూ టాటా సన్స్ కు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో టాటా ప్లే పూర్తిగా టాటా సన్స్ అనుబంధ సంస్థగా మారిపోనున్నది.

# ఐఆర్‌సిటిసి అందిస్తోన్న ఒడిశా టూర్ ప్యాకేజీ వివరాలివే..!




ఒడిశాలో ప్రసిద్ధిచెందిన ప్రదేశాలు చాలానే ఉన్నాయి. ఇక, ఇందులో పుణ్యక్షేత్రాలకు కొదవే లేదు. ఒడిశా రాష్ట్రంలోని ఆధ్యాత్మిక ప్రదేశాలను చూడాలనుకునేవారికి ఐఆర్‌సిటిసి ఓ సరికొత్త టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ ప్యాకేజీ మొత్తం మూడు రోజులు ఉంటుంది. ఈ టూర్ ప్యాకేజీ భువనేశ్వర్ నుంచి రోడ్డు మార్గంలో ఉంటుంది. ఈ ప్యాకేజీలో భాగంగా ఇందులో ప్రముఖ దేవాలయాలు కోణార్క్, పూరి సందర్శన, చిలికా లేక్, బీచ్‌లను సందర్శించేయొచ్చు. ఇక, ఈ ప్యాకేజీ ఎక్సోటిక్ ఒడిశా పేరిట ప్రారంభమైంది. 10760 రూపాయలతో ఈ టూర్ ప్యాకేజీ ప్రారంభమవుతుంది. ప్రతి రోజూ ఈ టూర్ పర్యాటకులకు అందుబాటులో ఉంటుంది. ఈ ప్యాకేజీ వివరాలు తెలుసుకుందాం పదండి..టూర్ ప్యాకేజీ వివరాలు..ఒక్కో వ్యక్తి ధర (ఒకటి నుంచి ముగ్గురు వ్యక్తులు)సింగిల్ ఆక్యుపెన్సీ రూ.26870 చెల్లించాల్సి ఉంటుంది. డబుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.14365 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ కీ రూ.10655 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.7005 చెల్లించాలి. చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.5630 చెల్లించాల్సి ఉంటుంది. ఒక్కో వ్యక్తి ధర (నలుగురు నుండి ఆరుగురు వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.12200 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ రూ.10760గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ. 3645 చెల్లించాల్సి ఉంటుంది. చైల్డ్ వితవుట్ బెడ్(5-11 ) రూ.3645 చెల్లించాలి. ఒక్కో వ్యక్తికి టిక్కెట్ వివరాలు... (07 నుండి పది మంది వ్యక్తులు)డబుల్ ఆక్యుపెన్సీ రూ.11450 చెల్లించాలి. ట్రిపుల్ ఆక్యుపెన్సీ అయితే రూ.10005 గా నిర్ణయించారు. చైల్డ్ విత్ బెడ్(5-11 ) రూ.3460 చైల్డ్ వితవుట్ బెడ్(5-11) రూ.3460 చెల్లించాల్సి ఉంటుంది. మూడు రోజుల టూర్ షెడ్యూల్..ఈ టూర్‌లో భాగంగా మొదటి రోజు ఉదయం భువనేశ్వర్ విమానాశ్రయం/రైల్వే స్టేషన్ నుంచి పర్యాటకులను పికప్ చేసుకుని కోణార్క్ మీదుగా పూరికి బయలుదేరుతారు. అనంతరం అక్కడ కోణార్క్ సూర్య దేవాలయం, చంద్ర భాగ బీచ్ వంటి ప్రదేశాల సందర్శన ఉంటుంది. ప్రయాణికుల సొంత ఖర్చుతోనే మధ్యాహ్న భోజనం చేయాల్సి ఉంటుంది. అనంతరం పూరీకి వెళ్లి హోటల్‌లో డ్రాప్ చేయాల్సి ఉంటుంది. రాత్రి భోజనం, స్టేయింగ్ అక్కడే హోటల్‌లో ఉంటుంది. ఇక, రెండో రోజు పర్యటనలో భాగంగా ఉదయం అల్పాహారం ముగించుకుని పూరి జగన్నాథ ఆలయ దర్శనానికి బయలుదేరాల్సి ఉంటుంది. అనంతరం చిలికా సరస్సును సందర్శిస్తారు. సతపద వద్ద సీ మౌత్ వరకు బోట్ రైడ్ ఉంటుంది. ఈ బోటి రైడ్‌కయ్యే ఖర్చులు ప్రయాణికులే చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఇక, అక్కడినుండి తిరుగు ప్రయాణంలో అలర్నాథ్ ఆలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం పూరీకి తిరిగి వెళ్లి హోటల్ కు చేరుకుంటారు. ఆ మరుసటి రోజు (మూడోరోజు) ఉదయం టిఫిన్ చేసి హోటల్‌లో చెక్ అవుట్ చేస్తారు. బ్రేక్ ఫాస్ట్ తర్వాత హోటల్ నుంచి చెక్-అవుట్ చేస్తారు. భువనేశ్వర్ పట్టణ టూర్ ఉంటుంది. ధౌలి స్థూపం, లింగరాజ్ ఆలయం, ఉదయగిరి, ఖండగిరి గుహలు, ముక్తేశ్వరాలయ సందర్శన ఉంటుంది. ఆ తర్వాత భువనేశ్వర్ ఎయిర్‌పోర్ట్ లేదా రైల్వే స్టేషన్‌లో పర్యాటకులను డ్రాప్ చేస్తారు. దీంతో ఈ టూర్ ప్యాకేజీ ముగుస్తుంది. ప్రయాణికులు ఇతర పూర్తి సమాచారం కోసంఒడిశా టూర్ ప్యాకేజీ బుక్కింగ్ అధికారికి వెబ్‌సైట్‌ను

### ఈ పత్రాన్ని కలిగి ఉంటే మీరు "ఆయుష్మాన్ కార్డ్" పొందుతారు: రూ. 5 లక్షల వరకు ఉచిత చికిత్స!




దల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల కింద ప్రజలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఈ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వాలు భారీగా ఖర్చు చేస్తున్నాయి. నిరుపేదలకు ఈ పథకాలు అందజేయాలనేది ప్రభుత్వ సంకల్పం. ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన-ముఖ్యమంత్రి యోజన ఈ పథకాలలో ఒకటి. దీని కింద ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తారు. ఈ ప్రయోజనాన్ని పొందేందుకు, ప్రజలు ఆయుష్మాన్ కార్డును పొందాలి, దీనికి అర్హత అవసరం. ఆయుష్మాన్ కార్డ్‌కు ఎవరు అర్హులు అనే సమాచారం ఇక్కడ ఉంది. ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, ముఖ్యమంత్రి యోజన వంటి వాటిని తీసుకోండి. మీరు ఈ హెల్త్ ప్లాన్‌లో చేరడం ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్సను సద్వినియోగం చేసుకోవాలంటే, ముందుగా మీరు దీనికి అర్హులా కాదా అనేది తెలుసుకోవాలి. కాబట్టి ఈ పథకం యొక్క అర్హత జాబితా గురించి తెలుసుకుందాం. మీ వద్ద ఈ పత్రాలు ఉంటే ఈరోజే ఆయుష్మాన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోండికార్డ్ హోల్డర్లుఅసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారుదినసరి కూలీగా పనిచేస్తున్న ప్రజలుగ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలునిరాశ్రయులైన లేదా గిరిజన ప్రజలుషెడ్యూల్డ్ కులాలు లేదా తెగలకు చెందిన వ్యక్తులుకుటుంబంలో వికలాంగులు ఉన్నవారు అర్హులు. ఎలా దరఖాస్తు చేయాలి? అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి సమీపంలోని పబ్లిక్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించవచ్చుఇక్కడకు వెళ్లడం ద్వారా, మీ అర్హత తనిఖీ చేయబడుతుంది మరియు మీకు సంబంధించిన పత్రాలు ధృవీకరించబడతాయిఅప్పుడు పరీక్ష సరైనదని తేలినప్పుడు, దరఖాస్తు చేయబడుతుంది. ఆయుష్మాన్ భారత్ యోజన కింద లభించే ప్రయోజనాలు, అర్హులైన మరియు ఆయుష్మాన్ కార్డు హోల్డర్ల గురించి ఆయన మాట్లాడారు. ఈ కార్డు ద్వారా మీరు ఆయుష్మాన్ యోజన కింద నమోదిత ఆసుపత్రిలో ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత చికిత్స పొందవచ్చు.

# తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజులు వర్షాలే- భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు



తెలుగురాష్ట్రాల్లో రాజకీయ వేడితోపాటు సూర్యుడి వేడి కూడా తగ్గింది. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్లో వాతావరణం ఎలా ఉంటుంది? రాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్గఢ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది. వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. తిరుమలలో కుండపోత...తిరుమలలో కుండపోత వాన వెంకటేశ్వర స్వామి భక్తులను ఇబ్బంది పెట్టింది. లోతట్టు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. అప్పటి వరకు ఉక్కపోతతో అల్లాడిపోయిన భక్తులు ఒక్కసారిగా చల్లటి వాతావరణం ఆవరించడంతో ఉపశమనం పొందారు. తెలంగాణలో వెదర్ చూస్తే...మరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com